నోటిఫికేషన్స్

ఎన్ఐఓటీ-చెన్నైలో 89 ప్రాజెక్ట్ స్టాఫ్ ఖాళీలు

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) 89 ప్రాజెక్టు స్టాఫ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ సైంటిఫిక్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ టెక్నీషియన్

విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్, అప్లైడ్ ఎలక్ట్రానిక్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్ డిజైన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో 10వ తరగతి, ఐటీఐ/ గ్రాడ్యుయేషన్/ డిప్లొమా/ బీఎస్సీ/ బీసీఏ/ బీఈ/ బీటెక్/ మాస్టర్స్ డిగ్రీ/ ఎంఎస్సీ/ ఎంఈ/ ఎంటెక్/ పీహెచ్‌డీ.

వయసు: 35-50 ఏళ్లు ఉండాలి. **ఎంపిక:** ఇంటర్వ్యూ/ టెస్ట్ ఆధారంగా.

ఇంటర్వ్యూలు: 09.03.2023 నుంచి 17.03.2023 వరకు నిర్వహిస్తారు.

ఇంటర్వ్యూ సమయం: ఉదయం 10 నుంచి ప్రారంభం.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28.02.2023

వెబ్‌సైట్: https://www.niot.res.in/niot1/recruitment.php

ట్రైనీ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్‌లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఘజియాబాద్ యూనిట్... సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

● ట్రైనీ ఇంజినీర్-1: 14 పోస్టులు ● ప్రాజెక్ట్ ఇంజినీర్-1: 36 పోస్టులు

అర్హత: 55% మార్కులతో బీఎస్సీ (ఇంజినీరింగ్)/ బీఈ, బీటెక్ (ఎలక్ట్రానిక్స్ / మెకానికల్)తోపాటు పని అనుభవం.

వయసు: 01.02.2023 నాటికి టీఈ పోస్టులకు 28 ఏళ్లు, పీఈ ఖాళీలకు 32 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: టీఈ పోస్టులకు రూ.150; పీఈ పోస్టులకు రూ.400 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు).

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25.02.2023.

రాత పరీక్ష తేదీ: 2023, మార్చిలో.

వెబ్‌సైట్: https://www.bel-india.in/

ఫోర్‌మెన్, డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు

కేంద్ర విభాగాలు/ శాఖల్లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

● ఫోర్‌మాన్ (ఏరోనాటికల్/ కెమికల్/ కంప్యూటర్- ఐటీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్ / మెటలర్జీ/ టెక్స్‌టైల్): 13 ● డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్: 12 ● అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్: 47 ● లేబర్ ఆఫీసర్: 1

అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, డిప్లొమా+ అనుభవం.

వయసు: ఫోర్‌మ్యాన్ పోస్టులకు 30 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్- 40 ఏళ్లు, అసిస్టెంట్ కంట్రోలర్- 35 ఏళ్లు, లేబర్ ఆఫీసర్ ఖాళీలకు 33 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 02-03-2023.

వెబ్‌సైట్: https://upsconline.nic.in/upsc/OTRP/index.php

వాక్ ఇన్స్

ఎయిర్ ఇండియాలో..

ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ వడోదర, రాజ్‌కోట్, జామ్‌నగర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుల్లో 68 పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

పోస్టులు: కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్, హ్యాండీమ్యాన్

అర్హత: ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, హెచ్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్+ అనుభవం.

ఎంపిక: పోస్టును అనుసరించి ట్రేడ్ టెస్ట్, ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, పర్సనల్/ వర్చువల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.500.

ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 14, 15, 16, 17, 18.

ఇంటర్వ్యూ కేంద్రాలు: వడోదర, రాజ్‌కోట్, జామ్‌నగర్.

వెబ్‌సైట్: http://www.aiasl.in/

580 డ్యూటీ ఆఫీసర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు

ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 580 పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

● ర్యాంప్ మేనేజర్: 04, ● డిప్యూటీ ర్యాంప్ మేనేజర్: 04 ● డ్యూటీ ఆఫీసర్ - ర్యాంప్: 28 ● డ్యూటీ ఆఫీసర్ - ప్యాసింజర్: 07 ● డ్యూటీ మేనేజర్ - కార్గో: 07 ● డ్యూటీ ఆఫీసర్ - కార్గో: 11 ● జూనియర్ ఆఫీసర్- కార్గో: 12 ● జూనియర్ ఆఫీసర్- టెక్నికల్: 36 ● కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 466 ● పారా మెడికల్ కమ్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 05

అర్హత: డిప్లొమా, సర్టిఫైడ్ కోర్సు, డిగ్రీ, పీజీ, హెచ్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అనుభవం.

ఎంపిక: పోస్టును అనుసరించి ట్రేడ్ టెస్ట్, పర్సనల్/ వర్చువల్ ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.500.

ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 17, 18, 19, 20, 21.

వేదిక: జీఎస్‌డీ కాంప్లెక్స్, సహార్ పోలీస్ స్టేషన్ దగ్గర, సీఎస్ఎంఐ విమానాశ్రయం, టెర్మినల్-2, గేట్ నం.5, సహర్, అంధేరి-ఈస్ట్, ముంబయి. **వెబ్‌సైట్:** http://www.aiasl.in/

డిజిటల్ మార్కెటింగ్ ప్రవేశం ఎలా?

బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) చదివి అకౌంట్స్ సెక్షన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నా. డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం చేయాలంటే ఏ కోర్సులు చదవాలి. అలాగే ఏ సబ్జెక్టుతో పీజీ చేస్తే ఉద్యోగావకాశాలు బాగుంటాయి?

– కె.పవన్‌కుమార్

■ డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగం పొందాలంటే మార్కెటింగ్, కంప్యూటర్ గురించి ప్రాథమిక అవగాహన ఉండాలి. దీంట్లో రాణించాలంటే.. గూగుల్ డిజిటల్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, వెబ్ ఎనలిటిక్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, మార్కెటింగ్ ఆటోమేషన్, వెబ్ డిజైనింగ్ లాంటి కోర్సులను ఆఫ్‌లైన్/ ఆన్‌లైన్‌లో చేయాలి. మీకు డిజిటల్ మార్కెటింగ్‌లో ఎనలిటిక్స్ రంగంపై ఆసక్తి ఉంటే గూగుల్ ఎనలిటిక్స్, గూగుల్ యాడ్ మేనేజర్, గూగుల్ యాడ్స్, హబ్ స్పాట్, మెయిల్ మోడో, జీటీ మెట్రిక్స్, బిట్లీ, హూట్ సూట్, కేన్వా, గెట్ రెస్పాన్స్, బజ్ సుమో లాంటి టూల్స్ నేర్చుకోవాలి. పీజీ విషయానికొస్తే.. ఎంబీఏలో మార్కెటింగ్/ డిజిటల్ మార్కెటింగ్/ మార్కెటింగ్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్ చదివితే డిజిటల్ మార్కెటింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

విస్తృత అవకాశాలకు చిరునామాగా నిలుస్తోంది.. ఆతిథ్య రంగం. ప్రతి సందర్భాన్నీ వేడుకగా జరుపుకునే సంస్కృతి, కొత్త పుంతలు తొక్కుతున్న పర్యాటకం, బయట భిన్నరకాల ఆహారాన్ని ఆస్వాదించే అలవాట్లు.. ఈ పరిణామాలన్నీ హాస్పిటాలిటీకి ప్రాముఖ్యంపెంచుతున్నాయి. దీంతో మేటి సంస్థల్లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసుకున్నవారు సులువుగా ఉద్యోగాలు పొందుతున్నారు. స్వయం ఉపాధితోనూ రాణిస్తున్నారు. ఆతిథ్యరంగంపై ఆసక్తి ఉన్నవారు దేశంలో విశిష్టమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) సంస్థల్లో చదవడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వొచ్చు. ఈ సంస్థలన్నీ ఉమ్మడి పరీక్షతో ప్రవేశం కల్పిస్తున్నాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ).. నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ -జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎన్‌సీహెచ్ఎం- జేఈఈ)-2023 ప్రకటన వెలువడింది.

అతిథి దేవో భవ.. ఉద్యోగాల హవా!

ఎన్‌సీహెచ్ఎం - జేఈఈ

కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ (ఎన్‌సీహెచ్ఎం అండ్ సీటీ) ఏర్పాటైంది. ఈ సంస్థ బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును ఐహెచ్ఎంల్లో అందిస్తోంది. వీరికి డిగ్రీలను జేఎన్‌యూ, న్యూదిల్లీ ప్రదానం చేస్తుంది. కోర్సులో ప్రవేశానికి ఎన్‌సీహెచ్ఎం- జేఈఈ రాయాలి. ఈ స్కోరుతో మొత్తం 75 సంస్థల్లో అవకాశం లభిస్తుంది. వీటిలో కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తోన్న 21 జాతీయ ఐహెచ్ఎంలు ఉన్నాయి. మిగిలినవి రాష్ట్ర స్థాయి, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్, ప్రైవేటు సంస్థలు.

తెలుగు రాష్ట్రాల్లో కేంద్రం ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్ఎం) హైదరాబాద్, రాష్ట్రీయ సంస్థలైన డాక్టర్ వైఎస్ఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ తిరుపతి, తెలంగాణ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంగారెడ్డి.. ఎన్‌సీహెచ్ఎం-జేఈఈతో ప్రవేశం కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని సంస్థల్లోనూ మొత్తం 11965 సీట్లు ఉన్నాయి. ఐహెచ్ఎం హైదరాబాద్‌లో 285, వైఎస్ఆర్ నిథమ్, హైదరాబాద్‌లో 120, తిరుపతి, మెదక్ ఐహెచ్ఎంలు ఒక్కోదానిలో 60 సీట్లు ఉన్నాయి. ఈ స్కోరుతో ఇతర ప్రైవేటు సంస్థల్లోనూ చేరవచ్చు.

ఉమ్మడి పరీక్ష

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. మొత్తం 200 ప్రశ్నలుంటాయి. ఇందులో న్యూమరికల్ ఎబిలిటీ అండ్ ఎనలిటికల్ ఆప్టిట్యూడ్ 30, రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్ 30, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ 30, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 60, సర్వీస్ సెక్టార్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు. ప్రతి సరైన సమాధానానికీ 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు. ప్రశ్నలు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి.

ఏం చదువుతారు?

బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు వ్యవధి మూడేళ్లు. మొత్తం 6 సెమిస్టర్లు. ఇందులో భాగంగా ఫుడ్ ప్రొడక్షన్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్, అకామడేషన్ ఆపరేషన్, ఫ్రంట్ ఆఫీస్, అకౌంటింగ్, కమ్యూనికేషన్, హోటల్ ఇంజినీరింగ్, న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్, కంప్యూటర్స్, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఫెసిలిటీ ప్లానింగ్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ అంశాల్లో అధ్యయనం చేస్తారు. కోర్సు చివరలో ప్రాజెక్టు వర్కు పూర్తిచేయాలి. ఇందుకోసం విద్యా సంస్థలు ఏదైనా హోటల్ లేదా క్యాటరింగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తర్ఫీదు అందిస్తాయి. ఈ కోర్సును జనరిక్‌తోపాటు శాకాహారుల కోసమూ అందిస్తున్నారు. వెజిటేరియన్ కోర్సు ఎంచుకున్నవారికి వెజ్ అంశాల్లో ప్రత్యేక తర్ఫీదు అందుతుంది. వీరు మాంసాహార వంటలను నేర్చుకోనవసరం లేదు.

ఉద్యోగాలిక్కడ

కేంద్రం ఆధ్వర్యంలో నడిచే ఐహెచ్ఎంల్లో కోర్సులు పూర్తిచేసుకున్నవారికి ఉద్యోగావకాశాలకు ఢోకా లేదు. ఈ సంస్థలకు జాతీయ స్థాయిలో ఉన్న గుర్తింపు, అవసరాలకు అనుగుణంగా అందిస్తోన్న సమగ్ర శిక్షణ ఇందుకు కారణం. దాదాపు ఈ సంస్థల విద్యార్థులందరూ ప్రాంగణ నియామకాల్లో అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు.

చదివిన స్పెషలైజేషన్ ప్రకారం... కిచెన్ మేనేజ్‌మెంట్, హౌస్ కీపింగ్ మేనేజ్‌మెంట్, ఫ్లైట్ కిచెన్స్/ ఆన్ బోర్డ్ ఫ్లైట్ సర్వీసెస్, వివిధ సేవా పరిశ్రమల్లో గెస్ట్/ కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్, ఫాస్ట్‌ఫుడ్ చెయిన్స్ లో ఎగ్జిక్యూటివ్, క్యాటరింగ్ సంస్థలు, షిప్పుల్లో సప్లై, కిచెన్ సెక్షన్ ఉద్యోగాలు; పర్యాటక సంస్థలు, కేంద్రాల్లో వివిధ రకాల సేవలు, బహుళజాతి కంపెనీల క్యాంటీన్లు, హౌస్ కీపింగ్ నిర్వహణ, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలల్లో ఫ్యాకల్టీ, సొంతంగా ఫుడ్ చెయిన్ ప్రారంభించడం... తదితర అవకాశాలు దక్కుతాయి. లీలా, ఒబేరాయ్, తాజ్, పార్క్, స్టార్ వుడ్, మారియట్... ఇలా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అందుకోవచ్చు. ఫుడ్ చైన్ సంస్థలైన కేఎఫ్‌సీ, మెక్ డొనాల్డ్స్, పీజాహట్, డామినోస్.. మొదలైనవి ప్రాంగణ నియామకాల్లో ఎక్కువమందిని తీసుకుంటున్నాయి. ఆర్మీలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఉద్యోగాలకు వీరు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఉన్నత విద్య

బీఎస్సీ తర్వాత ప్రత్యేక అంశంలో ప్రావీణ్యం పొందాలనుకున్నవారు రెండేళ్ల వ్యవధితో ఎమ్మెస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసుకోవచ్చు. పలు ఐహెచ్ఎంలు పీజీ కోర్సులు అందిస్తున్నాయి. వీటిని పూర్తిచేసుకున్నవారు బోధనలో రాణించవచ్చు లేదా ఆతిథ్య రంగంలో ఉన్నత స్థాయి హోదాలతో అవకాశం పొందవచ్చు. బీఎస్సీ అనంతరం పీజీ డిప్లొమా కోర్సుల్లోనూ చేరవచ్చు. వీటిని ఏడాది/ ఏడాదిన్నర వ్యవధితో పలు సంస్థలు అందిస్తున్నాయి. కొన్ని కార్పొరేట్ హోటళ్లలోనూ ఈ కోర్సులు పూర్తిచేసుకుని అక్కడే ఉపాధి పొందవచ్చు. ఐటీసీ, వెల్‌కమ్ గ్రూపులు వీటిని ప్రత్యేకంగా అందిస్తున్నాయి. కోర్సు పూర్తయిన వెంటనే ఆ సంస్థల్లో మంచి హోదా, వేతనంతో ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి.

మెరుగైన స్కోరుకు..

కేంద్రం ఆధ్వర్యంలో నడిచే ఐహెచ్ఎంల్లో ప్రవేశానికి పోటీ ఎక్కువ. అందువల్ల సీటు పొందడానికి మేటి స్కోరు తప్పనిసరి.

● ఈ పరీక్ష మరీ అంత కష్టమేమీ కాదు. ప్రశ్నల్లో కొన్ని సులువుగా, మరికొన్ని మధ్యస్థంగా ఉంటాయి.

● న్యూమరికల్ ఎబిలిటీ, ఎనలిటికల్ ఆప్టిట్యూడ్ విభాగంలోని ప్రశ్నలకు 9, 10 తరగతుల గణిత పుస్తకాలు బాగా చదవాలి. వయసు, పని-వేతనం, చైన్ రూల్, సమయం-పని విభాగాల్లో ప్రశ్నలు వస్తున్నాయి. గుణింతాలు, కూడికలు, తీసివేతలు, భాగహారం, కసాగు, గసాభా, సగటు, నిష్పత్తి, భిన్నాలు మొదలైనవాటిలో ప్రాథమికాంశాలపై దృష్టి సారించాలి. ప్రతి అంశంలోనూ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.

● రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్ విభాగంలోని ప్రశ్నలు తర్కంతో ముడిపడి ఉంటాయి. అయితే ఇవి తేలికగానే ఉంటాయి. బ్లడ్ రిలేషన్లు, సిరీస్, స్టేట్ మెంట్ అండ్ అజంప్షన్స్, వెర్బల్ రీజనింగ్ విభాగాలపై ఎక్కువ దృష్టి సారించాలి.

● జీకే, కరెంట్ అఫైర్స్ విభాగంలో ఎక్కువ ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్ (స్టాక్ జీకే) నుంచే వస్తున్నాయి. హిస్టరీ, పాలిటీ, జనరల్ సైన్స్‌ల్లోని ప్రాథమికాంశాల నుంచి వీటిని ఎక్కువగా అడుగుతున్నారు. అందువల్ల 8,9,10 తరగతుల సైన్స్, సోషల్ పుస్తకాల్లోని ముఖ్యాంశాలు బాగా చదువుకోవాలి. రాజధానులు, కరెన్సీ, పార్లమెంట్లు, క్రీడలు-విజేతలు, అవార్డులు, పుస్తకాలు-రచయితలు.. వీటిని ప్రాధాన్యంతో చదివితే ఎక్కువ మార్కులు పొందవచ్చు.

● ఆంగ్ల విభాగంలోని ఎక్కువ ప్రశ్నలు ప్రాథమిక స్థాయిలోనే ఉంటాయి. సమానార్థాలు, వ్యతిరేక పదాలు, కంజక్షన్లు, ప్రిపొజిషన్లు, పాసేజ్ మొదలైన విభాగాల నుంచి వీటిని అడుగుతారు. 9, 10 తరగతుల్లోని వ్యాకరణాంశాలు బాగా అధ్యయనం చేయాలి.

● సర్వీస్ సెక్టార్ ఆప్టిట్యూడ్ విభాగంలోని ప్రశ్నలు ఆతిథ్య, సేవా రంగాలకు చెందినవిగా ఉంటాయి. ప్రశ్నను బాగా చదివి, ఆలోచించి, విచక్షణతో సమాదానం గుర్తించవచ్చు. ఆతిథ్య పరిశ్రమ, సేవరంగంపై అవగాహన పెంచుకుంటే గరిష్ఠ మార్కులు సొంతం చేసుకోవచ్చు.

● పాత ప్రశ్నపత్రాలు నిశితంగా పరిశీలించాలి. ప్రశ్నలు ఏ అంశాల నుంచి, ఏ స్థాయిలో అడుగుతున్నారో తెలుసుకుని సన్నద్ధతను అందుకు తగ్గట్టుగా మలచుకోవాలి.

● పరీక్షకు ముందు వీలైనన్ని మాదిరి ప్రశ్నపత్రాలు సాధన చేసి, తప్పులు సరిదిద్దుకున్నవారు.. మేటి మార్కులతో కేంద్ర ఐహెచ్ఎంలో సీటు సాధించగలరు.

ముఖ్య సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తులు: ఏప్రిల్ 27 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్ రూ.450. ఈడబ్ల్యుఎస్ రూ.700. జనరల్, ఓబీసీ, ఓబీసీ-ఎన్‌సీఎల్.. వీరందరికీ రూ.1000.

పరీక్ష తేదీ: మే 14

అర్హత: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

వయసు: ఏ వయసువారైనా ఈ పరీక్ష రాసుకోవచ్చు. గరిష్ఠ వయసు నిబంధనను తొలగించారు..

పరీక్ష కేంద్రాలు: తెలంగాణలో.. హైదరాబాద్, వరంగల్. ఏపీలో.. గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం

వెబ్‌సైట్: https://nchmjee.nta.nic.in/

ఎస్ఈసీఎల్‌లో 405 కొలువులు

బిలాస్‌పూర్‌లోని మినీరత్న కంపెనీ 'సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్)'కు సంబంధించి 92 గనులు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. వీటిల్లో 70 అండర్‌గ్రౌండ్, 21 ఓపెన్‌కాస్ట్, 1 మిశ్రమ రకానికి చెందినవి. ఈ కంపెనీ తాజాగా మైనింగ్ సర్దార్, డిప్యూటీ సర్వేయర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం 405 కొలువుల్లో మైనింగ్ సర్దార్, టెక్నికల్ అండ్ సూపర్‌వైజరీ గ్రేడ్-సి 350 పోస్టులు ఉన్నాయి. వీటిల్లో ఎస్సీలకు 48, ఎస్టీలకు 97, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 42, ఈడబ్ల్యూఎస్‌కు 32, అన్‌రిజర్వుడ్‌కు 131 కేటాయించారు. డిప్యూటీ సర్వేయర్, టెక్నికల్ అండ్ సూపర్‌వైజరీ గ్రేడ్- సి పోస్టులు 55 ఉన్నాయి. వీటిల్లో ఎస్సీలకు 7, ఎస్టీలకు 14, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 7, ఈడబ్ల్యూఎస్‌కు 5, అన్‌రిజర్వుడ్‌కు 22 ఉన్నాయి.

అర్హతలు: 1. మైనింగ్ సర్దార్ పోస్టుకు మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్ష పాసవ్వాలి. మైనింగ్ సర్దార్‌షిప్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, ఫస్ట్ ఎయిడ్ అండ్ గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ ఉండాలి. లేదా మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్ష పాసై మూడేళ్ల మైనింగ్ ఇంజినీరింగ్ డిప్లొమా చేసి ఉండాలి. ఓవర్‌మేన్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, ఫస్ట్ ఎయిడ్ అండ్ గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ ఉండాలి.

2. డిప్యూటీ సర్వేయర్ పోస్టుకు మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్ష పాసవ్వాలి. ఓపెన్ కాస్ట్, అండర్‌గ్రౌండ్ కోల్‌మైన్స్‌లో పనిచేసేట్లుగా సర్వే సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.

● అభ్యర్థుల వయసు 30.01.2023 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు 3 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్ల మినహాయింపు ఉంటుంది.

ఎంపిక: అభ్యర్థులను రాత పరీక్ష, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. రాతపరీక్షలో.. 100 ప్రశ్నలకు 100 మార్కులు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. ఓఎంఆర్ షీట్‌పై జవాబులు గుర్తించాలి. నెగెటివ్ మార్కులుండవు.

● మైనింగ్ సర్దార్ పోస్టుకు నిర్వహించే రాత పరీక్షలో ఈ అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. కోల్ మైన్స్ రెగ్యులేషన్స్-1957, మైన్ గ్యాసెస్, డిటెక్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ ఇన్‌ఫ్లేమబుల్ అండ్ నాక్సియస్ గ్యాసెస్, మైనింగ్ మెథడ్స్, మైన్ వెంటిలేషన్, యూజ్ ఆఫ్ ఎక్విప్‌మెంట్, హెండ్ ఓవర్ అండ్ టేక్ ఓవర్ ఛార్జ్, యూజ్ ఆఫ్ బ్లాస్టింగ్ కార్డ్స్, ఎక్స్‌ప్లోజివ్స్ అండ్ యాక్సెసరీస్ అండ్ డెయిర్ యూజెస్, డీలింగ్ విత్ ద అకరెన్స్ ఆఫ్ ఫైర్, గ్యాస్, ఎయిర్-బ్లాస్ట్, ఇన్‌అన్‌డేషన్ ఆఫ్ మైన్స్ అండ్ స్టాండింగ్ ఆర్డర్స్, సపోర్ట్ ఆఫ్ వర్కింగ్ ప్లేసెస్, సేఫ్టీ ప్రొవిజన్స్ అండ్ ప్రికాషన్స్ మొదలైనవి.

● డిప్యూటీ సర్వేయర్ పోస్టుకు.. ప్రొఫెషనల్ నాలెడ్జ్, మైన్ గ్యాసెస్, మైనింగ్ మెథడ్స్, మైన్ వెంటిలేషన్, యూజ్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ లైక్ ఎనిమోమీటర్, మల్టీ-గ్యాస్ డిటెక్టర్, హ్యాండింగ్ ఓవర్ అండ్ టేకింగ్ ఓవర్ ఛార్జ్, కోల్‌మైన్స్ రెగ్యులేషన్స్, యూజ్ ఆఫ్ బ్లాస్టింగ్ కార్డ్స్, ఎక్స్‌ప్లోజివ్స్ అండ్ యాక్సెసరీస్ అండ్ డెయిర్ యూజ్ ఇన్ కోల్ మైన్స్, డీలింగ్ విత్ ద అకరెన్స్ ఆఫ్ ఫైర్, డిటెక్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ ఇన్‌ఫ్లేమబుల్ అండ్ టాక్సిక్ గ్యాసెస్ ఇన్ కోల్ మైన్స్, సేఫ్టీ ప్రొవిజన్స్ అండ్ ప్రికాషన్స్ ఇన్ అండర్ గ్రౌండ్ ట్రాన్స్‌పోర్టేషన్, థర్మల్ ఇంజినీరింగ్, కాంక్రీట్ టెక్నాలజీ, ఇరిగేషన్ ఇంజినీరింగ్, ది స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్, కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, సివిల్ ఇంజినీరింగ్ డ్రాయింగ్, ది డిజైన్ ఆఫ్ స్టీల్ అండ్ మేసన్రీ స్ట్రక్చర్, ఎన్విరాన్‌మెంటల్ పొల్యూషన్ అండ్ కంట్రోల్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అండ్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

● రాత పరీక్షలో సబ్జెక్టు సంబంధిత ప్రశ్నలే కాకుండా.. జనరల్ నాలెడ్జ్, జనరల్ సైన్స్, కరెంట్ అఫైర్స్ అంశాల నుంచీ ప్రశ్నలు ఇస్తారు. జనరల్ నాలెడ్జ్‌లో.. ఇండియన్ హిస్టరీ, పాలిటిక్స్, జాగ్రఫీ, ఆర్ట్స్, కల్చర్; జనరల్ సైన్స్‌లో.. ఫిజిక్స్, కెమిస్ట్రీ, డిఫెన్స్, అగ్రికల్చర్, స్పేస్, ఎన్విరాన్‌మెంట్, బయాలజీ; కరెంట్ అఫైర్స్‌లో.. ఎకానమీ, అవార్డ్స్, బ్యాంకింగ్, స్పోర్ట్స్, ఇంటర్నేషనల్ ఎఫైర్స్, కరెంట్ ఈవెంట్స్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

దరఖాస్తు ఫీజు: రూ.1180 ఆన